ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 06.04.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 225 కోట్ల రూపాయలతో చేపడుతున్న బాసర ఆలయ పునరాభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ప్రారంభించారు.

2. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల వారీగా సమస్యలను పరిష్కరిస్తామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

3. కొహెడ పండ్ల మార్కెట్ భూములతో సహా విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం పైనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు ఆరోపించారు.

4. కార్యకర్తల త్యాగం, నిస్వార్థ కృషి, నిబద్ధత వల్లే బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచందర్ రావు కొనియాడారు.

**BASARA:**

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ సరస్వతీ అమ్మవారి ఆలయమైన చారిత్రాత్మక బాసర ఆలయ పునరాభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 225 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి, ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుండి 60 వేల చదరపు అడుగులకు పెంచే ప్రణాళికలను ఆవిష్కరించారు. దీనిలో

భాగంగా నూతన శిఖరాలు, మంటపాలు, కారిడార్లను నిర్మిస్తారు. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి పనులు పూర్తయ్యేలా నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**బైట్ ... రేవంత్ రెడ్డి**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి వచ్చిన ముఖ్యమంత్రికి, ఈ ప్రతిష్టాత్మక పుణ్యక్షేత్ర ఆధునీకరణ పనులు విజయవంతం కావాలని వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.

DESK

**CM:**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేపట్టిన 1,400 కిలో మీటర్ల ప్రజా పాదయాత్ర మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకం అతి ప్రాముఖ్యమని చెప్పారు. అధికారం చేపట్టినప్పటి నుండి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్థానిక ప్రజలను కేవలం అమాయకులుగా కాకుండా, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన సాహస యోధులుగా అభివర్ణించారు. రాజకీయాలు కేవలం ఎన్నికలకే పరిమితమని, తమ ప్రభుత్వం పార్టీలకతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**DESK**

**మంత్రి అడ్లూరి ప్రజాపాలన**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల వారీగా సమస్యలను పరిష్కరిస్తామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్‌లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి

సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని చెప్పారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.

పిటిసి, జగిత్యాల

**PRAGATHI:**

ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో నాణ్యత, భద్రత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం ఈరోజు ఆహార భద్రత నియంత్రణ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో "ఈట్ రైట్ స్టే హెల్తీ" పేరున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం ఈనెల 6 నుండి 11 వరకు "ఆరోగ్య వారోత్సవం" నిర్వహిస్తున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

PTC, NLG

**BHADRADRI:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఈరోజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, విభాగాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, రోగులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఇన్ పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్.. వేసవి కాలంలో వడదెబ్బలు, నీరసం వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

PTC, BKGM

**HARISH:**

కొహెడ పండ్ల మార్కెట్ కోసం కేటాయించిన భూములతో సహా విలువైన ప్రభుత్వ భూములను అమ్మడంపైనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, ప్రభుత్వాలు దళారీల కంటే రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ కోసం భూమిని సేకరించి, రాబోయే వందేళ్ల అవసరాలకు తగ్గట్టుగా వెయ్యి కోట్ల రూపాయలతో భారీ ప్రాజెక్టును సిద్ధం చేసిందని హరీష్ రావు గుర్తు చేశారు.

DESK

**NAGARKURNOOL:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలో ఇప్పటికే రోడ్లను 56 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. అలాగే డ్రైనేజీ పనులకు సంబంధించి 40 కోట్ల రూపాయలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. రాజకీయాలకు తావులేకుండా పట్టణాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా నాగర్ కర్నూల్ అభివృద్ధికి తాను పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.

PTC, NKL

**BANDH:**

మెదక్ లో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బిజెపి, హిందూ సంఘాలు ఈరోజు బందు నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయాల పవిత్రకు భంగం కలిగిన ఘటనకు నిరసనగా ఈ ఉదయం నుంచి వాణిజ్య సముదాయాలు, పెట్రోల్ బంకులు, మొదలగు దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ... ఇటీవల కాలంలో హిందూ దేవాలయాలపై దాడులు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

PTC, MDK

**BRS:**

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ఈరోజు గజ్వేల్ లో బంద్ నిర్వహించారు. ప్రజ్ఞాపూర్ లోని ఆర్టీసీ డిపో ఎదుట బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో నాయకులు ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్య అని, అహంకారంతో కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో తమ ఉనికిని చాటుకునేందుకే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

PTC, SDPT

**RAMCHANDER RAO:**

హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో తెలంగాణ బీజేపీ ఈరోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు, బీజేపీ శాసనమండలి పక్ష నేత ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, ఇతర సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ... కార్యకర్తల త్యాగం, నిస్వార్థ కృషి, నిబద్ధత వల్లే ఈనాడు బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని కొనియాడారు.

**DESK**

**MAHABUBABAD:**

మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు.

STRINGER, MBBD

**వీసీ సజ్జనార్**

పిల్లల పట్ల తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్త వ్యవహరించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ల వినియోగం మితిమీరిపోతుందని, డిజిటల్ పరికరాలకు బానిసలుగా మారడం వల్ల చిన్నారుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉందని సజ్జనార్ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పని ఒత్తిడిలో ఉండి పిల్లలను పట్టించుకోకపోవడం వల్లే వారు స్మార్ట్ ఫోన్ల మాయలో చిక్కుకుంటున్నారన్నారు.

పిటిసి, హైదరాబాద్



**BANDH:** BJP and Other Hindu Organizations have organized complete Bandh in Medak Town today. The protest was against alleged attacks on Hindu temples in Medak Town. Petrol Bunks, other commercial shops were voluntarily shutdown this morning against desecration of hanuman temple in Medak. Speaking on the occasion BJP District President Mallesham Goud expressed concern on the increased number of attacks on Hindu temples. He alleged that some people were deliberately attacking temples, if these kinds of incidents repeat again, there would be severe consequences, he warned. He urged police and authorities to take stringent legal action against perpetrators of temple desecration. PTC/MDK 9

**BRS:** BRS leaders have organized bandh in Gajwel against alleged attack on MLA's camp office by Congress Leaders. BRS leaders staged a sit in protest in front of RTC depot at Pragnapur. Later, they took out a rally in Gajwel Town. On this occasion, BRS leaders shouted slogans against State Government. Speaking on the occasion, BRS leaders said that the attack on Gajwel MLA's camp office is heinous and condemnable and out of arrogance, Congress leaders indulging in attacks. To safeguard their identity, amid growing public opposition, Congress leaders have been perpetuating this kind of revenge politics, they alleged.PTC/SDPT 8

**MAHABUBABAD:** Mahabubabad District Collector Sneha Shabarish emphasized that officials must work with field-level coordination to control drug abuse. Presiding over the District Level Narco Coordination meeting at the collectorate, she released anti-drug wall posters and handbooks. The Collector instructed authorities to identify and take strict action against cannabis cultivation areas while ensuring no public consumption of alcohol occurs within the district. She further called for extensive awareness campaigns regarding the harmful effects of

drugs and cannabis through the display of informative videos and posters. Stressing the importance of a proactive approach, the Collector directed relevant department officials to ensure that the district anti-drug unit functions at full capacity to eradicate the drug menace effectively. STRINGER/MBBD 11



**BHADRADRI:** Bhadradri Kothagudem District Collector Ankit conducted a surprise inspection of the Julurupadu Primary Health Center today to evaluate its medical services and infrastructure. During his visit, the Collector thoroughly examined various departments and the hospital premises to ensure high standards of healthcare delivery. Upon noticing a rise in inpatient admissions related to heatstroke, he instructed medical staff to remain vigilant as temperatures climb during the summer season. He directed the authorities to maintain adequate stocks of essential medicines and ORS packets to treat dehydration and heat-related illnesses effectively. Furthermore, the Collector emphasized the importance of educating the public on preventive measures to stay safe during the summer heat. PTC/BKGM 10

**NAGARKURNOOL:** MLA Dr. Kuchukulla Rajesh Reddy expressed his commitment to transforming Nagarkurnool district headquarters into a model of development with the support of CM Revanth Reddy. Attending a municipal council meeting chaired by Thigala Sunendra, the MLA highlighted that roadworks worth 56 crore rupees have already been completed; while drainage projects valued at 40 crore rupees are underway. He noted that the Chief Minister is providing significant cooperation for the town's growth, including the construction of a new bus stand at a cost of 12 crore rupees. During the session, the MLA laid the foundation for drainage works in the 22nd ward and assured a grant of one crore rupees for a new municipal meeting hall following a request from the council. He urged the municipal body to work transparently and encouraged citizens to bring any grievances to his attention to ensure inclusive urban development.
PTC/NKL 12 **BASARA:** Chief Minister Revanth Reddy launched the grand redevelopment of the historic Basara Saraswati Temple, the only major shrine dedicated to the Goddess in South India. Laying the foundation for projects worth 225 crore rupees, the Chief Minister initiated plans to expand the temple area from 20,000 to 60,000 square feet. This transformation includes new peaks, pavilions, and corridors. He instructed officials to expedite construction to ensure

completion by the upcoming Godavari Pushkarams. Accompanied by Deputy CM Bhatti Vikramarka and other ministers, the Chief Minister received Vedic blessings for the successful modernization of this prestigious pilgrimage site.

DESK 9



**PRAGATHI:** Nalgonda District Collector B. Chandrashekhar urged citizens to prioritize food quality and safety standards while making purchases. As part of the 99-day action plan under the Praja Palana-Pragathi Pranalika initiative, he flagged off the "Eat Right, Stay Healthy" rally organized jointly by the Food Safety and Medical Health departments. Speaking on the occasion, the Collector highlighted the government's "Health Week" being observed from the 6th to the 11th of this month to promote public well-being. He emphasized the importance of regular exercise and a balanced diet in daily life while cautioning the public against adulterated food. To regulate food safety, the department has issued licenses to 100 street vendors in Nalgonda town. Additionally, a special mobile publicity vehicle has been deployed across the district to educate people about the health hazards and risks associated with consuming adulterated food products. PTC/NLG 12

**HARISH:** BRS leader Harish Rao criticized Chief Minister Revanth Reddy, alleging that the government is focused on selling valuable lands, including the site intended for the Koheda fruit market. During an inspection of the Rangareddy district site with Sabitha Indra Reddy, he emphasized that governments should prioritize farmers over middlemen. He noted that the previous administration had secured land for the market and prepared a 1,000 crore rupee project designed to serve for a century. Rao lamented that their vision for a world-class facility is being undermined by the current government's intent to dispose of the land.

DESK8

**PM:** Prime Minister Narendra Modi launched a scathing attack on the Congress party during a public meeting in Barpeta, Assam, accusing it of supporting infiltrators and facilitating illegal land encroachments. He alleged that Congress allowed the seizure of thousands of bighas of land belonging to sacred Vaishnavite monasteries. Modi emphasized that the party prioritized political

power over Assam's cultural and spiritual heritage. Regarding the Women's Reservation Bill & Delimitation, the Prime Minister assured that no state's representation would be harmed and urged all parties to support the legislations during the upcoming special parliamentary session starting April 16. NSD 9



**OATH:** Vice President and Rajya Sabha Chairman C P Radhakrishnan today administered the oath to nineteen newly elected members of the Upper house. Union Minister of State Ramdas Athawale and senior NCP-SCP leader Sharadchandra Pawar took an oath as members of the Rajya Sabha this morning. Both leaders are re-elected to the house from Maharashtra. Meanwhile, members from Tamil Nadu, West Bengal Odisha took the oath.

NSD 6

**DAY:** Senior BJP leader and Prime Minister Narendra Modi, along with other senior BJP leaders including Amit Shah and BJP President Nitin Nabin, wished their party workers on BJP's 47th Foundation Day. In a social media post, Mr Modi said that the party has always been at the forefront of serving society, guided by the principle of India First. He added that BJP workers are known for their selfless service, unwavering dedication and deep commitment to good governance. Mr Modi also remembered the countless workers whose dedication and sacrifices have shaped the party's growth over the decades. NSD 8

**RAMCHANDER RAO:** Telangana BJP Celebrated its formation day today at State BJP office in Hyderabad. On this occasion, BJP State President N. Ramchander Rao hoisted the party flag. Former Governor Bandaru Dattatreya, BJP National Leader Muralidhar Rao, BJP Legislative Council Floor Leader AVN Reddy, MLC Mulka Kumaraiah, BJP State Organisational Secretary Chandrashekar Tiwari, Other Senior Leaders, Party Workers participated in large numbers. Speaking on the occasion, Ramchander Rao stated that because of party worker's sacrifice, selfless work, commitment, today BJP emerged as world's largest party. Further he thanked every party worker for this achievement. He asserted that today marks, not just for celebrations, but it's also a proud moment, which shows nation first commitment. Additionally, he appealed that every party worker should come forward to build a strong, self-reliance, Vikshit Bharat under PM Modi leadership. DESK 12

**HEADLINES**

1. The BJP celebrated its Foundation Day across the country. PM Modi said the party has always been at the forefront of serving society, guided by the principle of "India First."

2. Chief Minister Revanth Reddy launched the grand redevelopment of the historic Basara Saraswati Temple. He instructed officials to expedite construction to ensure completion by the upcoming Godavari Pushkarams.

3. BRS leader Harish Rao criticized Chief Minister Revanth Reddy, alleging that the government is focused on selling valuable land, including the site intended for the Koheda fruit market.

4. Vice President and Rajya Sabha Chairman C.P. Radhakrishnan today administered the oath to 19 newly elected members of the Upper House.

**ORDER**

DAY – RAMCHANDER RAO – BASARA – PRAGATHI – PM-

**BREAK**

HARISH – OATH – BHADRADRI - NAGARKURNOOL – BANDH – BRS – MAHABUBABAD- OTHER ITEMS IF ANY…